విమర్శలు చేసిన వారిని వారి విజ్ఞతకే వదిలేస్తున్నా...

చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాను...

నా కుటుంబం.. నా నియోజకవర్గ ప్రజలు వేరు కాదు: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : చంద్రగిరి నియోజకవర్గంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ఆదర్శ నియోజకవర్గ తీర్చిదిద్దుతానని చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రగిరి మండలం తొండవాడలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పై విమర్శలు చేసిన వారిని వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగలేదని చెప్పారు.ఎన్నికలు వస్తున్నాయని నేను ఇలా చెప్పడం లేదు.. ఆ అవసరం నాకు లేదని,అభివృద్ధి చూపమని అడిగిన వారిని నేను సమాధానం చెబుతున్నాను.చంద్రగిరి నియోజకవర్గంలో అక్షరాల రూ.430 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాను..కుప్పంలో కూడా ఇంత అభివృద్ధి జరగలేదని చెవిరెడ్డి తెలిపారు.ప్రతి పంచాయతీకి రూ.2.50 కోట్లకు తక్కువ లేకుండా నిధులు కేటాయించాను.నా ప్రజల కోసం రూ.34 వేల విలువైన పెళ్లి కానుకలు అందజేస్తున్నాను.అందరికీ అన్ని వ్యసనాలు ఉంటాయి.. నాకు నా సంపదలో 75 శాతం నా ప్రజల కోసం ఖర్చు చేయడమే నా వ్యసనం ఎమ్మెల్యే తెలిపారు.నా కుటుంబానికి 25 శాతమే ఖర్చు చేస్తానని భాస్కర్ రెడ్డి వివరించారు.అభివృద్ధి నా బాధ్యత.. నాకు ప్రజలకు ఉన్న ఆత్మీయత అది.. మంచి అనిపించుకోక పోయినా పర్లేదు.. చెడ్డ పేరు తెచ్చుకోనని ఆయన స్పష్టం చెశారు.250 ఆర్వో వాటర్ ప్లాంట్ లు ప్రజలకు కోసం ఏర్పాటు చేశా.. పర్యవరణ పరిరక్షణకు 10 లక్షల పూలు, పండ్ల చెట్లు వంపిణీ చేశాని,430 రచ్చబండలను నిర్మించాము.. పోలీస్, ఎమ్మార్వో,ఎంపిడిఓ కార్యాలయాల్లో రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అభివృద్ధిని వివరించారు.చంద్రగిరి మండంలో 1150 సిమెంట్ రోడ్లు.. 340 బీటీ రోడ్లు, 115 మెటల్ రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి పనులు పరుగులు పెట్టిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ,ఆత్మీయ సభ నిర్వహణలో తన ప్రత్యేకతను భాస్కర్ రెడ్డి చాటుకున్నారని చెప్పారు.ఈ సమయంలో సీఎం జగన్ ఉంటే బాగుండేదని తెలిపారు.లోకేష్ పాదయాత్రలో అమ్మఒడి, విద్యాకానుక వంటి పథకాలు.. ఆపేస్తాను.. అని చెప్పడం తప్పని ఆయన విమర్శలు చేశారు. ప్రజలకు ఏమి చేస్తామని చెప్పడం లేదు కాని ఎదుటివారిని తిట్టడమే పనిగా పాదయాత్ర చేస్తున్నారని ఆరోపించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పెద్దమనిషి కాబట్టి నారా లోకేష్ విమర్శలను పట్టించుకోలేదని అన్నారు. మేనిఫెస్టో ప్రతి పథకాన్ని అమలు చేసిన నాయకుడు సీఎం జగన్ ఆయన కొనియాడారు. ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డి నీ గెలిపించాలని కోరారు.. పేద ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వం.. మహిళా సాధికారతకు కృషి చేస్తే .. మీరు ఎందుకు బాధపడుతున్నారు. అని ప్రతిపక్ష నాయకుడిని ప్రశ్నించారు. నారాయణ విద్యాసంస్థల కోసమే అమ్మ ఒడి, విద్యా కానుక వంటి పథకాలను రద్దు చేస్తామని ప్రకటిస్తున్నారని ఎద్దేవా చేశారు..ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ..అలుపెరగని పోరాట యోధుడు.. చెవిరెడ్డి..శ్యాం ప్రసాద్ రెడ్డి ని గెలిపించాలని.. అభ్యర్థించారు.. 13 లక్షల కోట్ల పెట్టుబడులకు సమ్మిట్ ద్వారా వచ్చాయన్నారు.ప్రజలకు సేవ చేయలేక.. కుప్పం పారిపోయిన చంద్ర బాబు.. నారావారి పల్లెలో అభివృద్ధి చేసి చూపాడు..జనరల్ ఎన్నికల్లో.. 175 స్థానాల్లో విజయం.. తథ్యమని జోస్యం చెప్పారు..టిడిపి కనుమరుగు అవుతుందన్నారు..ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండో నంబర్ పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.అంతకుముందు చెర్లోపల్లి నుంచి చంద్రగిరి మీదుగా తొండవాడ వరకు 2 వేలకు పైగా భారీ ర్యాలీ నిర్వహించారు. మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఓపెన్ టాప్ జీప్ పై ర్యాలీ లో పాల్గొన్నారు.. ఈ సమావేశంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైవీ సుబ్బారెడ్డికి ప్రపంచ వినియోగదారుల హక్కుల సదస్సుకు ఆహ్వానం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: భారత రాజధాని ఢిల్లీలో ఈ నెల 15న జరుగున్న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ సదస్సుకు హాజరు కావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని ఆహ్వానించారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను జాతీయ అధ్యక్షులు నాగేశ్వరరావు సూచనల మేరకు ఎన్ సీఆర్ సీ రాష్ట్ర చైర్మన్ బల్లా శ్రీనివాస్ ఆపరేషన్స్ అబ్జర్వర్ రాష్ట్ర ఛైర్మన్ ఏ. అవినాశ్ శుక్రవారం వైవీ సుబ్బారెడ్డిని విశాఖలో కలసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఎన్ సీఆర్ సీ చేస్తున్న సేవలను వారు వివరించారు. జాతీయస్థా యిలో వివిధ రాష్ట్రాల్లో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని వైవీ సుబ్బారెడ్డి ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం సదస్సు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సద స్సుకు తాను తప్పకుండా హాజరవుతానని ఆయన చెప్పారు. ఇందుకు వైవీ సుబ్బారెడ్డికి బల్లా శ్రీనివాస్,అవివాశ్ కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిఆర్సి రాష్ట్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలిపించండి

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గంలోని నగిరి మండలం యువతలకు ,పట్టుబద్రుల కు సోమవారం 13తారీఖు జరుగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ కంచర్ల శ్రీ కాంత్ గారికి మీ అమూల్యమైన ఓటును మొదటి అంకెకు ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరుతున్న ,కంచర్ల శ్రీకాంత్ పౌండెషన్ స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారు , యువత మెలుకో ఈసారి యువతలకు ఉద్యోగ అవకాశాలు రావలన్న ,నిరుద్యోగ బృతి రావలన్న కంచర్ల శ్రీకాంత్ గారిని గెలిపించాలని యస్.యస్.కుమార్ , టిడిపి రాష్ట్ర బీసీ సాధికార సమితి సభ్యులు ,తెలిపారు.

రేపు నాలుగు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. ప్రసాద్ వెల్లడి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నాలుగు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని గూడూరుజివిద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. ప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గూడూరు పట్టణంలోని గూడూరు 33/11 కేవీ నారాయణ సబ్ స్టేషన్, టౌన్ హాల్ సబ్ స్టేషన్ లలో మరమత్తులు, 11 కేవీ చెట్టు కొమ్మల కత్తిరింపుల కోసం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. గూడూరు ప్రజలు సహకరించవలసిందిగా కోరారు. అత్యవసర సర్వీసులు వారు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా కోరారు.

యాదవ భవన్ భూమి పూజకు తరలిరండి

యాదవులకు మయూరి శ్యామ్ పిలుపు

విశాలాంధ్ర - గూడూరు : ఉమ్మడి నెల్లూరు జిల్లా యాదవ భవన్ భూమి పూజ మహోత్సవం మార్చి 12న ఆదివారం నెల్లూరు నగరంలోని గొలగమూడి రోడ్డు, కొండాయపాలెం ప్రాంతంలో నిర్వహిస్తున్నట్లు నెల్లూరు జిల్లా యాదవ భవన్ ట్రస్టీ శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు, విజయవాడ రైల్వే డివిజన్ డీఆర్ యూసీసీ సభ్యులు డాక్టర్ బి. శ్యామసుందర రావు(మయూరి శ్యామ్ యాదవ్) తెలిపారు. ఈ భూమి పూజ మహోత్సవ కార్యక్రమానికి గూడూరు డివిజన్ నుంచి పెద్ద ఎత్తున యాదవులు తరలిరావాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా యాదవ సోదరులను కోరారు.

బడిబయట పిల్లలు, డ్రాప్ ఔట్ పిల్లలను పాఠశాలలో నమోదుకు చర్యలు చేపట్టాలి

-ఎన్‌సిడి సర్వే వివరాలు ఆధార్ అనుసంధానం వేగవంతం చేయాలి :కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలు 1 వ తరగతి సీట్ల ఖాళీల వివరాలను ఆన్లైన్ పోర్టల్లో ఈ నెల 16 లోపు తప్పక నమోదు చేయాలి.ఎన్ సి డి (అసంక్రమిత వ్యాధులు) సర్వేలో గుర్తించిన వ్యాధుల వివరాలను ఆధార్ అనుసంధానం తో ఖచ్చితత్వం గల సమాచారం అందుబాటులో ఉంటుందని, ఆ దిశలో అధికారులు చర్యలు తీసుకోవాలని, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, స్పందన గ్రీవెన్స్ అంశాలపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణ రెడ్డి అన్నారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి వర్చువల్ విధానంలో అమరావతి నుండి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, విద్యా, వైద్య ఆరోగ్య , మహిళా శిశు సంక్షేమ శాఖల కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించగా స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫెరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తెస్తే ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ అమలుకు ఎంతగానో ఉపకరిస్తుంది అని అన్నారు. ఎన్ సి డి సర్వే లో భాగంగా ఆధార్ అనుసంధానం చేసి డేటాబేస్ ఏర్పాటు, ఎబి కార్డ్ మరియు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ సందర్శన, బివి, డయాబెటిస్ గుర్తించిన వారికి ఫాలో అప్ మందులు, వైద్య సేవలు అందించేలా ఉండాలని అన్నారు. 2 వైరస్ లాంటి వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ప్రజల్లో రోగ నిరోధిక శక్తి పెంపొందేలా ఫ్యామిలీ డాక్టర్ పరీక్షలు నిర్వహణ మరియు చికిత్సలు చేపట్టాలని అన్నారు. గర్భిణీలకు, వారి ప్రసవానంతరం అందించే సేవలు, అనీమియా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని, హై రిస్క్ గర్భవతులకు వారం రోజుల ముందుగానే ప్రసవ సమయం అంచనా వేసి ఆసుపత్రుల్లో సుఖ ప్రసవం జరిగేలా తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ ద్వారా తరలించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పోషన్- ప్లస్ అందించడం ద్వారా మధ్యస్థ మరియు తీవ్ర అనీమియా నుండి గర్భిణీలు, 19 సంవత్సరాల లోపు పిల్లలు బయట పడవచ్చని అన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన -2023 మొదటి విడత కార్యక్రమాన్ని ఈ నెల 14న చేపట్టి విజయవంతం చేయాలనీ అన్నారు. సికిల్ సెల్ అనీమి యా నివారణలో వైద్య శాఖ మార్గదర్శకాలు అమలు చేయాలనీ, ఎండలు, వడగాలులు అంచనాలు ఉన్నందున వీహెచ్ సి స్థాయిలో అందుబాటులో ఓఆర్ఎస్ స్యాచేట్ లు అందుబాటులో ఉంచుకోవాలని, పాఠశాలల్లో తగినంత త్రాగు నీరు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ప్రజలు మధ్యాహ్నం 12 గం. నుండి 3 గం. వరకు అవసరం ఉంటే మాత్రమే బయట తిరగాలని సూచించారు. 2 ఇన్ఫ్లుఎంజా కు వైరస్ కు మందులు అందుబాటులో ఉండాలని అన్నారు. రేపటి నుండి వారం రోజులు ఫీవర్ సర్వే గ్రామ వార్డు సచివాలయం స్థాయిలో వైద్య శాఖ ఆదేశాల మేరకు చేపట్టాలని అన్నారు. బడి బయట పిల్లలను, డ్రాప్ ఔట్ పిల్లలను గ్రామ వార్డు స్థాయిలో గుర్తించి వారిని నాన్ రెసిడెన్షియల్ క్యాంప్, సీజనల్ హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించి వారిని వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలల సందర్శనను గ్రామ /వార్డు సచివాలయం మహిళా సంక్షేమ అధికారి, ఎడ్యుకేషన్ సంక్షేమ సహాయకులు తప్పని సరిగా లక్ష్యాల మేరకు తరచూ సందర్శించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే కన్సిస్టెంట్ రిథమ్ యాప్ లో నమోదు మరియు పరిష్కారం నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆ వివరాలు యాప్ లో అప్డేట్ చేయాలని సూచించారు . ఉప విద్యా శాఖాధికారులు, మండల విద్యాధికారులు పాఠశాలలు తనిఖీలు చేపట్టాలని, జిల్లాలో పదవ తరగతి పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా పకడ్బందీగా జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా విద్యా శాఖాధికారి శేఖర్ ను ఆదేశించారు. నాడు- నేడు పనులలో పురోగతి వేగవంతం చేయాలని అన్నారు. ఉచిత నిర్బంధ విద్య, విద్యా హక్కు చట్టం -2009 సెక్షన్ 12(1) ప్రకారం 25% సీట్లు ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు విద్యా సంవత్సరం 2023- 24 లో 1 వ తరగతి అడ్మిషన్ కొరకు సంబంధిత అధికారులు నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల పేద వారికి అందించే కుల ధృవీకరణ పత్రాలు, అనాథలకు, బాధితులకు వికలాంగులకు ధృవీకరణ పత్రాలు వెంటనే ఇచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఈ పథకంపై గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలోని 1 వ తరగతి వివరాలను, సిలబస్, ఖాళీలను ఆన్లైన్ పోర్టల్ లో ఈ నెల 16 లోపు నమోదు చేయాలని అన్నారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం లో విద్యార్థుల అడ్మిషన్ కొరకు తల్లిదండ్రులు ఈ నెల 18 నుండి వచ్చే నెల ఏప్రిల్ 7వ తేదీ లోపు హ్ట్ట్ప్స్://ఛ్స్వ.ఆప్చ్ఫ్స్.ఒర్గ్ అనే వెబ్సైట్ నందు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో డి సి హెచ్ ఎస్ ప్రభావతి, డి ఎల్ డి ఓ సుశీల దేవి, ఐసి డి ఎస్ పిడి జయలక్ష్మి , ఎస్ సి వెల్ఫేర్ ఆఫీసర్ చెన్నయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాజీ ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - గూడూరు : భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు తిరుపతి పార్లమెంట్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇంచార్జి, గూడూరు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తంరెడ్డి ఘన స్వాగతం పలికారు. శుక్రవారం వెంకయ్య నాయుడు నెల్లూరు జిల్లా పర్యటన ముగించుకుని చెన్నైకు వెళ్లేందుకు గూడూరు రైల్వే స్టేషన్ కు రాగా పురుషోత్తం రెడ్డి హృదయపూర్వకంగా ఘన స్వాగతం పలికారు. వెంకయ్య నాయుడు పాపారెడ్డిని ఆప్యాయతగా పలకరిస్తూ, కుటుంబ క్షేమ సమాచారాలు క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని ఆనందం వ్యక్తపరిచారు. వారి వెంట బిజెపి సీనియర్ నాయకుడు ఆనంద రెడ్డి, గూడూరు అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు అరికట్ల బాలకృష్ణమ నాయుడు తదితరులు ఉన్నారు.

మహిళా రక్షణకు దిశా

మహిళల భద్రతలో కీలక భూమిక : న్యాయవాది రాజేశ్వరరావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఏపీలో మహిళల భద్రతలో దిశ యాప్ కీలక భూమిక పోషిస్తూ మహిళా రక్షణకు తోడ్పడుతుందని న్యాయవాది రాజేశ్వరరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని 23 వ వార్డు సచివాలయంలో దిశా యాప్ పై, మహిళా సంరక్షణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యాయవాది రాజేశ్వరరావు మాట్లాడుతూ ఏపీలో మహిళల భద్రతలో దిశ యాప్ కీలక భూమిక పోషిస్తోందని తెలిపారు. ఆపదలో ఉన్నామని మహిళలు దిశ యాప్ ద్వారా సంప్రదిస్తే గరిష్టంగా ఆరేడు నిముషాల్లోనే పోలీసులు అక్కడకు చేరుకుని రక్షణ కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దిశ వ్యవస్థను సమర్థంగా పనిచేసేందుకు అవసరమైన మౌలిక వసతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చారు. జాతీయ స్థాయిలో దిశ యాప్‌కు ఎన్నో అవార్డులు లభించాయని, ఎన్నో రాష్ట్రాలు దిశ యాప్ పనితీరును పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏపీకి పంపించి పరిశీలించాయని చెప్పారు. ఆపదలో చిక్కుకున్న మహిళలు సహాయం కోరిన వెంటనే అక్కడకు పోలీసులు చేరుకుని రక్షణ కల్పించే వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆవిష్కరించిందని, అదే 'దిశ' మొబైల్ యాప్ అన్నారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం దిశానిర్దేశం ప్రకారం పోలీసు శాఖ 'దిశ' యాప్‌ను రూపొందించిందని, ఎన్నో వినూత్నమైన ఫీచర్లతో రూపొందించిన ఈ యాప్ ఆధునిక సాంకేతిక వ్యవస్థతో దేశ వ్యాప్తంగా ప్రశంసలు పొందుతోందని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి మీ ఆండ్రాయిడ్ ఫోన్ లో ఈ అప్ వేసుకోవాలని తెలిపారు, న్యాయపరమైన సలహాలు , సందేహాలు ఉంటే 15100 కాల్ చేయాలన్నారు. మహిళా పోలీస్ దివ్య మాట్లాడుతూ దిశా యాప్ ఎలా పనిచేస్తుంది అని క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమములో గరికపాటి రమేష్ , శ్రీరామ్, పారా లీగల్ వాలంటరీ, మహిళా పోలీస్ దివ్య, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

గూడూరుకు చేరిన జనసైనికుల పాదయాత్ర

- జన సైనికులకు నయీమ్ ఘన స్వాగతం

విశాలాంధ్ర - గూడూరు : వెంకటగిరి నుండి ప్రారంభమైన చలో మంగళగిరి జన సైనికుల పాదయాత్ర శుక్రవారం సాయంత్రం గూడురుకు చేరుకుంది. గూడూరులో గూడూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షుడు సయ్యద్ నయీమ్ జనసైనికులకు ఘన స్వాగతం పలికారు. వెంకటగిరి నుండి మచిలీపట్నం జనసేన పార్టీ సెంట్రల్ కార్యాలయం వరకు పాదయాత్రను వెంకటగిరిలో ప్రారంభించారు. జనసేన వెంకటగిరి మండల అధ్యక్షులు, చిరంజీవి యువత అధ్యక్షుడు కోన రవిశంకర్, గుగ్గిళ్ళ నాగరాజుల ఆధ్వర్యంలో జన సైనికులు ఈ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ పదవ ఆవిర్భ దినోత్సవం మార్చి 14న అంగరంగ వైభవంగా మచిలీపట్నంలో జరుగుతున్నందున వెంకటగిరి నుండి పాదయాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో పలు సమస్యలు సేకరించి 13వ తేదీ రాత్రికి మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకొని 14వ తేదీ ఉదయం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి సేకరించిన సమస్యలు తీసుకెళ్తామన్నారు. ఈ పాదయాత్రలో ప్రజలు వారి స్థానిక సమస్యలను అందించవచ్చని తెలిపారు. గూడూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు సయ్యద్ నయీమ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మండుటెండలను సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేపట్టడం గొప్ప విషయమన్నారు. ప్రజా సమస్యలపై జనసైనికులు వేగంగా స్పందిస్తారన్నారు. పాదయాత్రలో ఉన్న జన సైనికులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు చిరంజీవి యువత, జనసేన, పవన కల్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - గూడూరు : పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్య - భవిష్యత్తు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సెలర్ పద్మశ్రీ కొలకలూరి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ప్రత్యేకించి ఆహ్లాదకరమైన ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజికి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థి కేవలం ఇంజనీరింగ్ చదివి ఉద్యోగం సంపాదించడమే కాకుండా, పది మందికి ఉపాధి కల్పించే వినూత్నమైన ఆలోచనలతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధనుంజయ, వేణుమాధవ్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, డైరెక్టర్ మోహన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టిటిడి కళాశాలల్లో చదవడం పూర్వజన్మ సుకృతం : జేఈవో

- శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల 47వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర స్వామివారి పాదాల చెంతగల టీటీడీ కళాశాలల్లో చదవడం విద్యార్థినుల పూర్వజన్మ సుకృతమని జేఈవో సదా భార్గవి పేర్కొన్నారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల 47వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఈవో మాట్లాడుతూ, ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, పట్టుదలతో శ్రమిస్తే అనుకున్న స్థాయికి చేరుకోవచ్చని చెప్పారు. విద్యార్థినులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, క్రమశిక్షణతో నడచుకుని చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ కళాశాలలో నిర్వహిస్తున్న డిఇసిఇ, డి.ఫార్మసీ గ్రూపులకు నేషనల్ బోర్డు అఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు లభించడం హర్షణీయమన్నారు. ఇందు కోసం సహాయ సహకారాలు అందించిన అన్ని విభాగాల అధికారులకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ విద్యాశాఖ అధికారి డా. ఎం.భాస్కర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డా. జి.అసుంత, ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ ఎం.మునిరత్నం నాయుడు అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీ కోదండరామాలయానికి వెండి చామరాలు విరాళం

విశాలాంధ్ర-తిరుపతి:తిరుపతిలోనిశ్రీ కోదండరామ స్వామివారి ఆలయానికి శుక్రవారం రూ.1.20 లక్షల విలువైన రెండు వెండి చామరాలు(విసనకర్రలు) విరాళంగా అందాయి. తిరుపతికి చెందిన శ్రీ వెంకటేశ్వరయ్య, శ్రీ ఉదయలక్ష్మి దంపతులు ఈ విరాళాన్ని ఆలయ డెప్యూటీ ఈఓ నాగరత్నకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆనంద కుమార దీక్షితులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డిని గెలిపించండి

ఇంటింటి ప్రచారంలో శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టభద్రులను తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును బ్యాలెట్ నందు రెండవ వరుసలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డికి ఎదురుగా 1 అనే అంకెను వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు వైయస్సార్ పార్టీ శ్రేణులతో కలిసి పట్టభద్రులను కోరారు. ఈనెల 13వ తేదీన నిర్వహించే తూర్పు రాయలసీమ (ప్రకాశం, నెల్లూ రు చిత్తూరు) జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలోని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధు సూదన్ రెడ్డి ఆదేశాలతో 21,22 వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును బ్యాలెట్ నందు రెండవ వరుసలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఎదురుగా 1 అనే అంకెను వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరు తూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు వైయస్సార్ పార్టీ శ్రేణులతో కలిసి పట్టభద్రులను కోరారు. ఆయా వార్డుల్లోని ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన పట్టభద్రుల యొక్క ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి వారికి బ్యాలెట్ నమూనా పత్రాలను అందజేసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి సృష్టించిన నవరత్నాలను అలాగే ఇంటింటికి చేరిన లబ్ధిని కరపత్రాల ద్వారా అందజేసినటువంటి ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, అటువంటి వారు నియమించిన అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. అలాగే శ్రీకాళహస్తి నియోజ కవర్గ శాసనసభ్యులైనటువంటి బియ్యపు మధుసూదన్ రెడ్డి చేస్తున్న సహాయ సహకారాలు, పట్టణా భివృద్ధికి చేపట్టిన అనేక కార్యక్రమాలు మనకందరికీ తెలిసినవే. కావున ఎమ్మెల్యే బియ్యపు మధు సూదన రెడ్డి నాయకత్వంలో అంజూరు శ్రీనివాసులు పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో కలిసి ఓటు హక్కు కలిగిన పట్టబద్రులు అన్ని ఇళ్లకు తిరిగి ఓటు వేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నందా మెడికల్స్ నందరాజు, ఎం.ఆర్.మురళి, సూరావారి సురేష్, కంచి గురవయ్య, జిలాని భాష, పెరుమాళ్, పసల కుమార్ స్వామి, పీఎం చంద్ర, కంఠా ఉదయ్ కుమార్, సెన్నేరు కుప్పం శేఖర్, డిష్ ధర్మయ్య, యోగ, బావాజీ, మాధవయ్య, చాన్ భాషా, జబ్బార్, తిమ్మివుల్లా ఖాన్, ఫయాజ్, చిర్రి నాగేశ్వరావు, సుబ్రహ్మణ్యం, వెంకటరెడ్డి, బాలిశెట్టి నరసింహా, బాల గౌడ్, జయ శంకర్, మోహన్, జ్ఞానం ప్రకాష్, గౌస్ భాష, ఇస్మాయిల్, బుగ్గ హరి, మదన్, నవీన్,సుధీర్, సునీల్, తేజ, భార్గవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

కన్సల్టెన్సీ పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

విశాలాంధ్ర -చిత్తూరు: కన్సల్టెన్సీ పేరుతో సుమారు రూ.70 లక్షల వరకు మోసం చేసిన ముఠాను చిత్తూరు క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొంత కాలంగా సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆశ బలికి అమాయకులైన బి.టెక్ పూర్తిచేసిన విద్యార్థులను టార్గెట్ చేసి వారి వద్ద నుండి సుమారు 70 లక్షల వరకు డబ్బులు కాజేసిన జి.అనిల్ కుమార్ రెడ్డిని చిత్తూర్ క్రైమ్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసారు. ఈ మోసాలకు అనిల్ కుమార్ కు సహకరించిన అతని స్నేహితుడు శివ కుమార్ ను కూడా అరెస్ట్ చేయడం జరిగింది. కొర్లగుంట, తిరుపతి నందు నివాసముంటున్న సాయి శ్రీనివాస్ కు బెంగుళూరు లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని అతని వద్ద నుండి డబ్బులు తీసుకొని అతనిని మోసం చేసాడని బాధితుడి ఫిర్యాదు మేరకు చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి చిత్తూరు క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించి శుక్రవారం ముద్దాయిలను క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. వీరు దాదాపు 25 మందిని మోసం చేసినట్టు పోలీసులు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే కాకుండా పక్క రాష్ట్రం లో కూడా వీరి బాధితులు ఉండటంతోదానిపైకూడా విచారణ చేస్తామని ఇటువంటి కన్సల్టెన్సీ లపై దృష్టి సారిస్తామని చిత్తూరు క్రైమ్ పోలీసులు తెలిపారు . ఇలాంటి దళారులను నమ్మి మోసపోవద్దని ఇప్పటికే ఏదైనా కన్సల్టెన్సీ చేతిలో మోసపోయిన వారు వెంటనే వారి సంబందింత పోలీస్ స్టేషన్ లో తెలుపవలెనని చిత్తూరు పోలీసు సూచించారు. ఈ ఘటనపై సమగ్రంగా విచారణ జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కుప్పం బాదూరులో అధికారులకు సన్మానం

విశాలాంధ్ర - తిరుపతి: రామచంద్రపురం మండలం కుప్పం బాదురు లో ఐసిడిఎస్ శాఖ ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వేడుకలకు పుత్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మజా రెడ్డి, సూపర్వైజర్లు రేవతి , మనీలా, ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిడిపిఓ పద్మజా రెడ్డి మాట్లాడుతూ, అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని చెప్పారు. మహిళలు భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా కొనసాగాలని కోరారు. ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు ఐసిడిఎస్ పుత్తూరు ప్రాజెక్టు సిడిపిఓ పద్మజా రెడ్డి, సూపర్వైజర్లు మనీలా, రేవతి లను దుశాలువ తో ఘనంగా సన్మానించారు. పూలమాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండలం అంగన్వాడీ కార్యకర్తలు, కుప్పం బాదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నేరి,పుదుకుప్పం గ్రామాలను కబలిస్తున్న కాలుష్యం

------ చర్యలకు వెనుకంజ వేస్తున్న మండల అధికారులు -----




విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండల పరిధిలోని పుదుకుప్పం ,దాసుకుపం పంచాయతీ పరిధిలోని చెన్నేరి గ్రామాలను కాలుష్యం కబళిస్తోంది.తమిళనాడులో అల్యూమినియం,బ్యాటరీ వంటి వివిధ పరిశ్రమల నుంచి వెలువడుతున్న ప్రమాదకర వ్యర్థ పదార్థాలను చెన్నేరి సరిహద్దు ప్రాంతానికి తరలించి డంపింగ్ చేసుకుంటున్నారు. ముఖ్యంగా చెన్నేరి జగనన్న కాలనీకి సమీపంలో ప్రమాదకర వ్యర్థ పదార్థాల రీసైకిలింగ్ దందా గుట్టు చప్పుడు కాకుండా నడుస్తోంది. రసాయనాల రీసైక్లింగ్ ప్రక్రియ భారీ స్థాయిలో కొనసాగుతూ ఉండడంతో ప్రధానంగా చెన్నేరి,ఎస్టీ కాలనీ,పుదుకుప్పం,జగనన్న కాలనీ వంటి ప్రాంతాలు కాలుష్యం కోరల్లో చిక్కుకుంటున్నట్టు గ్రామస్తులు పలువురు ఆందోళన చెందుతున్నారు. తమిళనాడు ప్రాంతాల్లో అల్యూమినియం,బ్యాటరీ పరిశ్రమల ద్వారా పోగవుతున్న వ్యర్థ పదార్థాలు(బ్లాక్‌పౌడర్)ను కొందరు టన్నులు కొద్ది ఇక్క డ తీసుకొచ్చి కుప్పలు పోస్తు న్నారు. తదనంతరం పెద్ద పెద్ద గుంతలు తీసి వాటిని నీళ్లతో నింపి బ్లాక్ పౌడర్(వ్యర్థ పదార్థాలను) కలిపి నీటితో జల్లెడ పట్టి శుద్ధి చేయడం ద్వారా జింకు, అల్యూమినియం వంటి ముడి సరు కులను తీస్తున్నారు.వీటిని మరల తమిళనాడులోని బ్యాటరీ, అల్యూమినియం వంటి పరిశ్రమలకు తరలిస్తున్నారు.ఈ రీసైకిలింగ్ ప్రక్రియలో వెలువడుతున్న ప్రమాదకర రసాయనాల పదార్థాలు పంట పొలాల్లోకి, చెరువుల్లోకి వదిలి పెడుతున్నారు.పైగా బ్యాటరీ,అల్యూమినియం వ్యర్థ పదార్థాల రీసైక్లింగ్లో పెద్ద ఎత్తున భూగర్భ జలం కలుషితమవుతున్నాయి.పైగా ఈ ప్రాంతం నుంచి అత్యధిక వేడి విరజిమ్మడంతోపాటు వాయు కాలుష్యం బాగా పెరిగి పోతోంది.రసాయనాల కారకాల వ్యర్థాలతో జల కాలుష్యం వల్ల పశువుల మేత,నీళ్లు తాగడానికి కూడా ఇబ్బం దులు ఏర్పడుతు న్నాయి .పైగా జగనన్న కాలనీకి వెళ్లే లబ్ధిదారులు ముక్కులు మూసుకొని వెళ్లే పరిస్థితి దాపరించాయి. అల్యూమిని యం, బ్యాటరీ పరిశ్రమ నుంచి వెలువడుతున్న వ్యర్థ పదార్థాలను ఇక్కడ తరలించడం వల్ల పర్యావ రణం పై దుష్ఫలితాలను చూపుతున్నట్టు పుదు కుప్పం ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. గతంలో నాగలాపురం మండలం సురుటు పల్లెలో జరుగుతున్న ఈ రీసైక్లింగ్ దందాను అక్కడ ప్రజలు వ్యతిరే కించి ఆందోళన చేపట్టడంతో రీసైకిలింగ్ ప్రక్రియను అక్కడ విరమిం చుకొని చెన్నేరి ప్రాంతానికి తరలించారు.రీసైకిలింగ్ పక్రియకు సంబంధించి సంబంధిత యాజమాన్యానికి ఎటువంటి అనుమతులు లేకపోవడం గమనార్హం.అయితే ఈ ప్రమాదకర రసాయనాల రీసైకిలింగ్ ప్రక్రియపై ఇటీవల పత్రికల్లో కథనాల రావడంతో నెల రోజులు పాటు మూసివేసిన తిరిగి పున ప్రారంభించారు.గత ఏడాదిగా చెన్నేరిలో అల్యూమినియం రీసైకిలింగ్ దందాను కొందరు గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న సంబంధిత మండల అధికా రులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రమాదకర రసాయన కారకాలు గాలిలో, జలంలో కలుస్తున్నందువల్ల శ్వాసకోస, ఉదర సంబంధిత,మోకాలు నొప్పులు,విష జ్వరాలు వంటి పలు రోగాల బారిన సమీప ప్రజలు పడుతున్నారు.పైగా మళ్లీ ఈ దందా ప్రారంభం కావడంతో సంబంధిత యాజమాన్యంతో కాసుల కోసం కక్కుర్తి పడి అధికారులు కుమ్మక్కు అయ్యారు ఏమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతోపాటు సత్యవేడు నుంచి ఊతుకోట ప్రధాన మార్గంలో చెన్నేరి వద్ద కూత వేటు దూరంలో రీసైకిలింగ్ ప్రక్రియ నడుస్తున్న సంబం ధిత పంచాయతీ అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం ఆందోళన నెలకొంటుంది.ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు దీనిపై స్పందించి వివిధ పరిశ్రమల నుంచి అల్యూమినియం, జింక్ వంటి వ్యర్థ పదార్థాలను ఇక్కడికి తరలించి జల వాయు కాలుష్యాలకు కారణం అవుతూ పర్యావర ణానికి పెను ముప్పుగా మారిన రీసైకిలింగ్ దందాను అరికట్టడానికి తగినచర్యలు తీసుకోవాలనిచెన్నేరి,పుదుకుప్పంగ్రామస్తులుపలువురుకోరుతున్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

బోగస్ ఓట్లను తొలగించాలి: జెసికి టిడిపి వినతి

విశాలాంధ్ర -చిత్తూరు: ఉమ్మడి ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం లో అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతుందని శుక్రవారం చిత్తూరు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర కు టిడిపి నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నేత నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ తిరుపతి నగరంలో అధికార పార్టీ సుమారు 7000 బోగస్ ఓట్లను నమోదు చేశారని. కనీసం పదో తరగతి వరకు కూడా చదువుకొని వారిని కూడా ఓటర్లుగా నమోదు చేశారని, అధికారి పార్టీ దొంగ సీన్లు ఫేక్ సర్టిఫికేట్లతో ఈ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించారు. దీనిపై తిరుపతి నగరంలో పలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని అలాగే తిరుపతి కలెక్టర్ సైతం విన్నవించడం జరిగిందన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి వెంటనే బోగస్ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు. చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు పులివర్తి నాని ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు మోహన్ రాజు , చంద్రనాయుడు. శశిధర్ బాబు. దుర్గా చౌదరి. మేషక్,రాజశేఖర్ శేషాద్రి నాయుడు, కుమార్ ప్రభు, తేజ, కంద స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: మహిళల సమస్యలను పరిష్కరించాలని ఏపీ వ్యవసాయవృత్తి దారుల యూనియన్ మహిళా కార్యదర్శి పార్వతి అన్నారు. రాజుల పల్లె దళితవాడలో శుక్రవారం వ్యవసాయ వృత్తులు యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళలు సమస్యలైన గృహింస మహిళల పైన పని భారం అత్యాచారాలు వరకట్న వేధింపులు బాల్యవివాహాల అరికట్టాలని అన్నారు .మహిళా కూలీలకు రోజుకు 850 రూపాయలు ఇవ్వాలని, మహిళలు ప్రసావ సమయంలో నెలకు రూ 10 వేలు చొప్పున 6 నెలలు ఇవ్వాలని కోరారు. భూమిలేని ఎస్సీ, ఎస్టీ మహిళలకు 5 ఎకరాలు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభరీతలో బోధించాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:-విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభరీతిలో బోధించాలని సర్వ శిక్ష అభియాన్ జిల్లా అసిస్టెంట్ సీఎమ్ఓ అధికారిణి ఉదయలక్ష్మి అన్నారు. పులిచెర్ల మండలం ఎల్లంకి వారి పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన జగనన్న విద్యా కానుక కిట్లను పరిశీలిం చారు. విద్యార్థులు తప్పనిసరిగా యూనిఫామ్, షూస్, టై ధరించాలని, మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం భోజనం ఉండాలని అన్నారు. అనంతరం పులిచెర్ల లో మండల విద్యాశాఖ కార్యాల యాన్ని సందర్శించి విద్యాశాఖ ప్రగతి పై ఎంఈఓ సిద్దరామయ్యతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిద్దరామయ్య, సిఆర్పిలు మునీర్ అహ్మద్, వేణుగోపాల్, అశ్రు ప్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా శ్రీకాంత్‌ను గెలిపించాలి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:- చిత్తూరు ,నెల్లూరు, ప్రకాశం పట్టబద్రుల స్థానం నుంచి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీకాంత్ ను గెలిపించాలని తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయుడు అన్నారు. పులిచెర్ల మండలం మంగళంపేట గడ్డం వారి పల్లె నన్నూరు వారి తదితర పంచాయతీలలో శుక్రవారం పట్టభద్రులను కలిసి టిడిపిఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ గెలిపించాలని కోరారు .ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాజంపేట కార్యనిర్వహణ కార్యదర్శులు లెక్కల ధనంజయ నాయుడు ,సుబ్బారెడ్డి , మండల ఉపాధ్యక్షులు ఇనాయ్ తుల్లా ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచార కమిటీ నెంబర్ అన్సర్ భాష , నాయకులు ప్రభాకర్, భాష, మల్లెల సురేష్ , రవి, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: మండల విద్యాధికారిగా ఉన్న వెంకట రమణారెడ్డి మెడికల్ లీవ్ లో ఉండడంతో జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారిగా ఈ చంద్రశేఖర్ రెడ్డినీ నియమించడంతో ఆయన శుక్రవారం రోజున బాధ్యతలు చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళతానని రాబోయే పోటీ పరీక్ష ల్లో విద్యార్థులు ఉత్తీర్ణ శాతం సాధించే దిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు ఇప్పటినుండే పదవ తరగతి పరీక్షలను ఎదుర్కోవడానికి కావలసిన ప్రణాళికలను ప్రతి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు అనంతరం ఉపాధ్యాయులు సిఆర్పిలు మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తండ్రి జ్ఞాపకార్థం తనయుడి విరాళం

విశాలాంధ్ర - చౌడేపల్లి: శెట్టిపేట పంచాయితీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేకలచిన్నేపల్లి యందు మధ్యాహ్నభోజన విరామ సమయంలో తన తండ్రి విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ రేగంటి. నరసింహులు 18వ.వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం పదవ మరియు తొమ్మిదవ తరగతుల విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క పాడ్, జామెంట్రీ బాక్స్, లాంగ్ స్కేల్, పెన్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి.నాగమల్లిక అధ్యక్షతన అందించడమైనది. ఈ సందర్భంగా దాత రేగంటి. దేవానంద్ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఆజన్మాంత మర్చిపోకూడదని తల్లిదండ్రులు కోల్పోతే తిరిగి పొందలేమని తల్లిదండ్రులు ప్రత్యక్ష దేవుళ్ళని వారిని ఎప్పటికీ మర్చిపోకూడదని నేడు చాలా మంది విజ్ఞానవంతులు అనాథాశ్రమంలో ఉంచుతున్నారని నవ మాసాలు మోసి విద్యాబుద్ధులు చెప్పి ఉన్నత పదవులు అధిరోహించేటట్లు అహర్నిశలు తమ రక్తాన్ని చెమటను దారబోసి పిల్లల అభివృద్ధిని ఆకాంక్షించే ప్రత్యక్ష దేవుళ్ళను ఎప్పటికీ మర్చిపోకూడదని విద్యార్థులకు సూచిస్తూ చిన్నతనం నుండి సేవాభావం కలిగి ఉండాలని ఆకాంక్షించడమైనది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రవికుమార్ ,తేజ్ కార్తీక్ ,యోగ్ నిఖిల్ ఉపాధ్యాయులు శివరాత్రి. వీరభద్రయ్య, దామోదరం,శ్రీనివాసులు,గోవిందు,లింగయ్య,బీసబత్తిని.పురుషోత్తం,చంద్రశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సి కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించండి

ఇంటింట తెలుగుదేశం పార్టీ నాయకుల ఎన్నికల ప్రచారం



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టభ్రదుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ని గెలిపించా లని కోరుతూ టిడిపినాయకులు పట్టభ్రదుల ఓటర్లనుకలిసి ఓట్లను అభ్యర్థించారు. శ్రీకాంత్ గెలుపు కోసం టిడిపి నాయకులు శ్రీకాళహస్తి మండలంలో ఎన్నికల ప్రచారంను జోరుగా సాగిస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి రూరల్, బివి పురం, మెలచ్చూరు గ్రామంలలో పట్టభద్రులను టిడిపి కలిసి ఈ నెల 13వ తారీఖున జరుగు ఎమ్మెల్సి ఎన్నికల్లో పట్టబద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న కంచర్ల శ్రీకాంత్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కంచర్ల శ్రీకాంత్ ని గెలిపించుకుంటే అసెంబ్లీలో పట్ట బద్రుల సమస్యలన్నీ పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి ఛైర్మన్ ఆర్.చెంచ్చయ్య నాయుడు, మాజీ సింగల్ విండో ఛైర్మన్ రవీంద్రనాథ్ రెడ్డి, ఎస్‌టి రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయులు, బివి పురం వెంకట సుబ్బారెడ్డి, రఘు నాయుడు, నగేశ్వర్ రెడ్డీ, వంశీ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా ఎన్నికల కౌంటింగ్ నిర్వహించాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : ఈ నెల 16 న శాసన మండలి ఎన్నికల కౌంటింగ్ ను పగడ్బం దీ గా నిర్వహించే దుకు సిద్ధం కావా లని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు.శుక్రవారం ఆర్‌విఎస్ కాలేజీ ఆడిటో రియం నందు ప్రకాశం- నెల్లూరు- చిత్తూ రు పట్టభద్రుల ఉపా ధ్యాయుల నియోజ క వర్గశాసనమండలి ఎన్నికలు ఈ నెల 13న జరగనున్న నేప థ్యం లో కౌంటింగ్ ఈనెల 16న ఆర్‌విఎస్ కాలేజ్‌లో నిర్వ హణ లో భాగంగా కౌంటింగ్ పర్సనల్స్ కు రెండో సారి శిక్షణా తరగతులను తిరు పతి,అన్న మయ్య, చిత్తూరు జిల్లాల వారీగా నిర్వహించ గా ఏఆర్ఓ మరియు డిఆర్ఓ.ఎన్.రాజశేఖర్ పర్య వేక్షణ చేయ గా రిటైర్డ్ ఎ జె సి మరియు మాస్టర్ ట్రైనర్ వి.ఆర్. చంద్రమౌళి కౌంటింగ్ నిర్వహణ మరియు సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు పట్టభద్రుల ఉపా ధ్యాయుల నియోజ క వర్గశాసనమండలి ఎన్నికలకు సంబం ధించి నెల 16న ఆర్ విఎస్ లా కాలేజీలో ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్, ఆర్ వి ఎస్ ఇంజ నీరింగ్ కళాశాలలో పట్టభద్రుల నియో జకవర్గ ఎన్నికల కౌంటింగ్ నిర్వహిం చడం జరుగుతుం దని తెలి పారు.. ఈ కౌంటింగ్ నిర్వహణకు విధులు కేటాయించిన కౌంటింగ్ పర్సనల్స్ నిష్పక్ష పాతంగా కౌంటింగ్ ప్రక్రియను నిర్వహిం చేందుకు భారత ఎన్నికల సంఘం వారి ఎన్నికల నియమావళి పై రూపొందించిన మాన్యువల్ పై పూర్తి అవగాహనను ఏర్ప రచుకొని పగడ్బందీ గా ఎన్నికల కౌంటింగ్ జరపాలన్నారు.ఏ ఆర్ ఓ మరియు డిఆర్ఓ మాట్లాడుతూ శాసలిమండలి ఎన్నికల ఓట్ల లెక్కిం పు ప్రక్రియ సమర్థ వంతంగా చేయాలని అప్రమత్తంగా వ్యవ హరించాలని సూచించారు.రిటైర్డ్ ఏ జే సీ మరియు మాస్టర్ ట్రైనర్ విఆర్‌చంద్రమౌళి మాట్లాడుతూ శాసనమండలి ఓట్ల లెక్కింపుప్రక్రియ కు సంబ ంధించి పట్ట భద్రులు, ఉపాధ్యా యుల నియోజకవర్గ కౌంటింగ్ కు కేటా యించిన కౌంటింగ్ పర్సనల్స్ కౌంటింగ్ మాన్యువల్ లోని ప్రతి అంశం పై అవ గాహన అవసరమ ని తెలుపుతూ సందేహాలను నివృత్తి చేశారు.శిక్షణ తరగతుల అనంతరం ప్రాక్టికల్‌గా డమ్మీ కౌంటింగ్ ప్రక్రియను కౌంటింగ్ పర్సనల్స్ చేయిం చి వారి సందేహాల ను నివృత్తి చేశారు.ఈ శిక్షణ తరగతుల లో తిరుపతి, అన్న మయ్య డి ఆర్ ఓ లు శ్రీనివాసరావ్, సత్యనారాయణ,జడ్పీ సిఈఓ ప్రభాకర్‌రెడ్డి ,చిత్తూరు, నగరి,కుప్పం, పలమనేరు మదన పల్లె, సూళ్లూరుపేట,శ్రీకాళహస్తి గూడూరు ఆర్డీఓలు రేణుకా,సుజన, శివయ్య,మురళి, చంద్ర ముని రాణార్, రామారావు, కిరణ్ కుమార్,కౌంటింగ్ పర్సనల్స్,ఎన్నికల విభాగం అధికారు లు,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి : డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర -గంగాధర నెల్లూరు : అభివృద్ధిని చూసి ఓటు వేయాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు ఆయన శుక్రవారం నాడు గంగాధర నెల్లూరు పాలసముద్రం మండల పరిధిలో నీ పాఠశాల ఉపాధ్యాయులను కలిసి వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చాక నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు ను మార్చి ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన ఘనత జగన న్నదని ప్రతి పేద పిల్లవాడు ఉన్నత చదువులు చదవాలని అమ్మ ఒడి పథకం తీసుకువచ్చి తల్లుల కష్టాలు తీర్చిన ఘనత జగనన్నదని ఆయన అన్నారు తరువాత ఇక్కడున్న టిడిపి నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని వాళ్ళు ఎన్ని కుతంత్రాలు చేసినా ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని ఎవరి ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలుసని రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి 175 స్థానాలు కట్టబెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివ ప్రకాష్ రాజు మాట్లాడుతూ టిడిపి నాయకులు రోడ్లు మా ప్రభుత్వంలోని ప్రారంభించామని మేము నిధులు కూడా మంజూరు చేసామని వారు అనడం హాస్యాస్పదంగా ఉందని వారు నిధులు విడుదల చేసి ఉంటే నిరూపించాలని ఆయన అన్నారు అదేవిధంగా దేవాలయాలు ఇంకా రెండు నెలలలో పూర్తి చేస్తామని ఆయన అన్నారు వారు మాట్లాడినట్లు మేము మాట్లాడడానికి ఎంతో సమయం పట్టదని ఇంకనైనా పద్ధతిగా మాట్లాడితే వారికి మంచిదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ తులసి యాదవ్ జడ్పిటిసి అన్బలగన్ వైస్ ఎంపీపీ శేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధికి పట్టం కట్టండి



విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి సీఎం ప్రతిపాదించిన తూర్పురాయల సీమ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటీ శ్యామ్ ప్రసాదొడ్డిని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డిని గెలిపించాలని వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి వైఎస్సార్సీపీ తరఫున పోటీ పడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 75 సంవత్సరాల్లో ఎప్పుడూ చూడ లేని అభివృద్ధిని సీఎం జగనన్న చేసి చూపుతున్నారని, భారీగా పరిశ్రమలు -నెలకొల్పిం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న జగనన్న ప్రభుత్వాని ఆదరించి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకు సహకరించాల్సిన అవసరం ఎంతైనా.. ఉందన్నారు.ఈ క్రమంలో భాగంగా కార్వేటినగరం ఏఎడబ్ల్యూ, బండ్రేవు కాలనీ, సుద్దగుంట, కేఎంపురం. డీఎం పురం, కొత్తగుంట, కత్తెరపల్లి, పాదరకుప్పం గ్రామాల్లో పర్యటించి పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, కోఆప్షన్ మెంబర్ పబ్బం ప్రభాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మార్చ్ 14 న నులి పురుగుల నివారణ మందుల పంపిణీ



విశాలాంధ్ర - పెద్దపంజాణి : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మార్చి 14వ తారీఖున మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి హేమలత గారు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి అందజేయాల్సిన మాత్రలను నిడిగుంట ప్రాథమిక పాఠశాల నందు ఆశా వర్కర్లు మరియు ఆరోగ్య కార్యకర్తల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు మండలంలోని అందరూ ప్రధానోపాధ్యాయులు 14 వ తారీఖున విద్యార్థులకు ఈ మాత్రలు ఇప్పించవలసిందిగా ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో సిఆర్పిలు రమేష్,రఘు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధే కుటుంబ అభివృద్ధి: రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మహిళా అభివృద్ధి ద్వారానే కుటుంబ అభివృద్ధి సాధ్యమవుతుందని రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటరత్నం తెలిపారు. రాష్ట్రీయ సేవా సమితిలోని రాస్ మహిళా భారతి ప్రాజెక్టు పాపానాయుడుపేట శాఖ ద్వారా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటరత్నం మాట్లాడుతూ రాస్ సంస్థ మహిళా అభివృద్ధి ద్వారానే కుటుంబ అభివృద్ధి సాధ్యమవుతుందని, కాబట్టి రాస్ లో ఎక్కువ కార్యక్రమాలు మహిళలు, చిన్నపిల్లలను దృష్టిలో పెట్టుకొని నిర్వహిస్తుందని తెలిపారు. ముందుతో పోల్చి చూస్తే మహిళలు అభివృద్ధి చెందారని, కానీ మహిళ ఆర్థిక క్రమశిక్షణను పెంపొంది ంచు కుంటూ పిల్లలను లింగ వివక్ష లేకుండా సమాన అవకాశాలు కల్పించాలని, దీని ద్వారా పిల్లలలో ఆత్మ నున్యత భావము రాదని వివరిం చారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన రాస్ సంయుక్త కార్యదర్శి మమత మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో పిల్లలు పెద్దలు ఎక్కువమంది సెల్ఫోన్ వాడకం, టీవీలను చూడడం ఎక్కువ అయిందని, దీనితో కుటుంబ సంబంధ బాంధవ్యాలు తగ్గిపోతున్నాయని వివరించారు. వాటిని తగ్గించుకొని భారతీయ సాంస్కృతిని దిశ దశల వ్యాప్తి చెందాల్సిన బాధ్యత మహిళలపై ఎంతైనా ఉందని వివరించారు. మరో విశిష్ట అతిథిగా బాపూజీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ వి.బాలాజీ నాయుడు మాట్లాడుతూ నేటి మహిళలు ఆర్థిక సామాజిక శాస్త్ర సాంకేతిక రాజకీయ సాంస్కృతిక రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించారని, దానికి కారణం మహిళలలో వచ్చిన చైతన్యమే కారణమని, అందుకు రాస్ అందిస్తున్న సేవలు నిదర్శనమని, ఇదే ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని సూచించారు. రాస్ డైరెక్టర్ వి.నాగరాజు మాట్లాడుతూ మహిళలు నిత్యం నూతనంగా ఉండాలని, సృజనాత్మక దృక్పథంతో ఆలోచించాలని, అప్పుడే మహిళ అభివృద్ధి కలుగుతుందని, అందుకు తగిన సహాయ సహకారాలు రాస్ సంస్థ ద్వారా అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా పేదవారికి చేతి కర్రలు, దుప్పట్లు, బియ్యము, చనిపోయిన వృద్ధులకు భీమా 15 వేల రూపాయలు అందించడం జరిగినది. మహిళలకు పసుపు కుంకుమ, పసుపు దారం, గంధము, గాజులు, స్వీట్స్‌శబరిఅందించారు.మహిళలుపిల్లలుచేనిర్వహించినపాటలుసాంస్కృతికకార్యక్రమాలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వి.వేణుగోపాల్ చౌదరి, ఎక్స్ ప్రెసిడెంట్ సి.బాలాజీ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారి అన్నాదొరై, డైరెక్టర్ మత్తుమందు బానిసల పునరావాస కేంద్రము గిరి ప్రసాద్, క్షేత్రాధికారి ముని పార్థసారథి, ఎంఐఎస్ కోఆర్డినేటర్, రాస్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రక్త హీనతను అరికట్టేందుకు మందు బిళ్ళలు పంపిణీ

విశాలాంధ్ర - రామకుప్పం : విద్యార్థులు చిన్న పిల్లల కు రక్త హీనత అరికట్టేందుకు మందు బిళ్ళలు పంపిణీ చేసిన మండల పరిధిలోని రామకుప్పం,విజలాపురం, వీర్నమల పీహెచ్సీల వైద్యాధికారులు డాక్టర్ అల్తాఫ్ , డాక్టర్ లోకేష్ , మరియు డాక్టర్ శశిధర్ లు శుక్రవారం మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అందజేశారు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన వారికి ప్రత్యేకంగా గుర్తించి వారిలో రక్త హీనత అరికట్టేందుకు మందు బిళ్ళలను ఉపాధ్యాయులకు అందించడం జరిగిందని ఈ నెల 14 న జాతీయ డీవార్మింగ్ డే కావడంతో విద్యార్థులకు పంపిణీ చేయాలని సూచించారు ఈ మందు బిళ్ళలు వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు అదేవిధంగా విద్యార్థులకు వ్యక్తి గత పరిశుభ్రత మరియు పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను అవగాహన కల్పించాలని సూచించారు కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

పలమనేరు - విశాలాంధ్ర: రూరల్ మండలంలోని జగమర్ల దేవలంపెంట ప్రాథమిక పాఠశాల యందు 26 మంది పిల్లలకు మాత్రలు పంపిణీ చేశారు. అనంతరంమార్చి 14 వ తేదీ న 1 -19 సంవత్సరము లోపు పిల్లలకు అల్బెన్డజోల్ మాత్రలు పంపిణీ చేయు కార్యక్రమమును పలమనేరు మండల ఏవో రాజేష్ ద్వారా మండలము లోని ప్రవేట్ ప్రభుత్వ పాఠశాల అల్బెన్డజోల్ మాత్రలను వైద్యాధి.కారులు అనౌఖి ప్రశాంతి మండల ఆరోగ్య విస్తారణాధికారి జయశంకర్ ద్వారా పంపిణీ చేయాలని సూచించడం జరిగిందనారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది కుసుమ, జమున, రాధ,మమత, గీత, ఆశలు శ్రీదేవి, ఉమ, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో రోజు రోజుకి పెరిగిపోతున్న గంజాయి తరలింపు, విక్రయం

విశాలాంధ్ర - కుప్పం : కొంత మంది యువత, విద్యార్థులు గంజాయి మత్తుకు బానిసలు అవుతున్నారా అన్న ప్రశ్న కుప్పం నియోజకవర్గ ప్రజలకు తావిస్తోంది అని చెప్పుకోవచ్చు. దీనికి ప్రధాన కారణం ఈ మధ్య పదే కుప్పం లో అక్రమ తరలింపు, విక్రయిస్తున్న గంజాయి పట్టివేతలు, అరెస్టులు జరుగుతున్నదే అని చెప్పుకోవచ్చు. కుప్పం మున్సిపాలిటీ మల్లానూరు క్రాస్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ నెల 3 వ తేదీన ముగ్గురు వ్యక్తులు అక్రమంగా రెండు కిలోల గంజాయిని తరలిస్తూ కుప్పం అర్బన్ పోలీస్ ఇన్స్పెక్టర్ టి. శ్రీదర్, ఎస్సై శివ కుమార్ ల చేతికి పట్టుబడి అరెస్ట్ అయ్యారు. జనవరి 17 వ తేదీన గుడిపల్లి మండలం గణేష్ పురం క్రాస్ వద్ద అక్రమంగా 4 కిలోల గంజాయి తరలిస్తూ కుప్పం రూరల్ ఇన్స్పెక్టర్ రియాజ్ అహ్మద్, గుడుపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు, ఐడీ పార్టీ సిబ్బందికి పట్టుబడి ఇద్దరు అరెస్ట్ అయ్యారు. నిన్నటి రోజు శుక్రవారం గుడుపల్లి మండలం, కుప్పం-పలమనేరు రోడ్, చప్పిడిగరుగులు క్రాస్ వద్ద కుప్పం రూరల్ ఇన్స్పెక్టర్ రియాజ్ అహ్మద్, గుడుపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు, సిబ్బంది నిర్వహించిన తనిఖీల్లో శాంతిపురం మండలం, కడపల్లి పంచాయితీ, మాదనపల్లి గ్రామస్తుడు మునివెంకటప్ప అనే వ్యక్తి వద్ద నుండి అక్రమంగా తరలిస్తున్న 10 కిలోల గంజాయిని స్వాదీనము చేసుకొన్నారు. గంజాయి నివిశాఖపట్నంకు చెందిన వ్యక్తి కుప్పంకు అక్రమంగా తీసుకొచ్చి మునివెంకటప్ప విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. మునివెంకటప్ప చిన్న చిన్న ప్యాకె ట్లుగా గంజాయిని చేసి కుప్పం తో పాటు బెంగళూరు పరిసర ప్రాంతాలలో అమ్ముతున్నట్లు తెలుస్తోంది. గుడుపల్లి పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి నిందితుడు మునివెంకటప్పను రిమాండుకు తరలించినట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా కుప్పం నియోజకవర్గ పోలీస్ అధికారులు ఎంత ప్రయత్నించినా , తనిఖీలు నిర్వహించి అక్రమ గంజాయి విక్రయాలకు, తరలింపుకు పాల్పడిన వారిని అరెస్టు చేస్తున్నాగాని... గంజాయి అక్రమ రాయుళ్ల హవా యదేచ్ఛగా కొనసాగుతోందా.. అని, యువత , విద్యార్థులు గంజాయి మత్తుకు బానిస లు అవుతున్నారా అన్న కుప్పం నియోజకవర్గ ప్రజల ప్రశ్న ప్రశ్నగానే మిగిలిపోయిందిఅని చెప్పుకోవచ్చు.

13న పోలింగ్ జరగ నున్న ప్రాంతాలకు సెలవు

జిల్లా కలెక్టర్ మరియు రిటర్నింగ్ అధికారి

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రకాశం నెల్లూరు చిత్తూరుపట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ను పురస్కరించు కుని జిల్లా లో పోలింగ్ జరగనున్న ఈ నెల 13 సోమవారం పోలింగ్ జరగనున్న 100 పోలింగ్‌స్టేషన్ల పరిధిలో సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు రిటర్నింగ్అధికారియం.హరినారాయణన్‌శుక్రవారంఒకప్రకటనలో తెలిపారు.

విస్తృతంగా ఎన్.వి.ఆర్. ట్రస్ట్ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు మండలం, చదళ్ల గ్రామానికి చెందిన శ్రీ .ఎన్ వేణుగోపాల్ రెడ్డి గారు స్థాపించిన ట్రస్ట్ యొక్క సేవా కార్యక్రమాలు నియోజకవర్గ స్థాయిలో దూసుకెళ్తున్నాయి. అనేక పురాతన ఆలయాలకు విరాళాలు ఇవ్వడమే కాకుండా చాలామంది నిరుపేద విద్యార్థులకు కూడా ఆర్థికంగా సహాయం చేయడం జరుగుతుంది .వాటిలో భాగంగానే, పుంగనూరు మండలం పిచ్చిగుండ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయం కొరకు 20వేల రూపాయలు విరాళంగా గురువారం రోజున ఇవ్వడం జరిగింది అంతకాకుండా పుంగనూరు మండలం బర్నేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాల యని ర్మాణం కొరకు 15 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. అలాగే రామస ముద్రం మండలం మినికి గుంతవారి పల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వినాయకుని ఆలయానికి 15 వేల రూపాయలు, చదళ్ల గ్రామంలో ధనుష్ అనే పేద విద్యార్థి ఫీజు కొరకు 15 వేల రూపాయలు, మరియు చదళ్ల గ్రామంలోని చంద్రప్ప కుమార్తె వివాహానిక 7వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ సంధర్భంగా ఎన్ వి ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులువేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం నేను అదృష్టంగా భావిస్తున్నానని, మా ట్రస్ట్ ద్వారా రానున్న రోజుల్లో కూడా అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, నారాయణ రెడ్డి, వెంకట రెడ్డి, వెంకట రెడ్డి, , సందీప్ రెడ్డి, మరియు మిత్రులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు



విశాలాంధ్ర- పలమనేరు : స్థానిక ఎంబి టీ రోడ్డు సరస్వతి కేఫ్ ఎదురుగా శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని స్థాపించడం జరిగింది. ఈ విగ్రహానికి దిష్టి నివారణ కార్యక్రమంలో భాగంగా 41 రోజులు ఒక్కో కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి పూజలు చేసి నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా 35వ రోజు కొత్తపేట కు చెందిన నారాయణస్వామి నాయుడు శుక్రవారం ఉదయం శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్ర మంలో సంపత్, జయశంకర్, శ్యామ్, కోటి, శివ,పుష్పాల వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల కోసం విస్తృత ప్రచారం

విశాలాంధ్ర- పలమనేరు : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డి కోసం ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి స్థానిక కౌన్సిలర్ శ్యామ్ సుందర్ రాజ్ వీరు ఇరువురు శుక్రవారం ఉదయం పట్టణంలోని రాధా బంగ్లా లో నివాసం ఉంటున్న ప్రజల వద్దకు వెళ్లి గ్యాజువేట్లకు కరపత్రాలు అందించి మీ ఓటు శ్యాం ప్రసాద్ రెడ్డికి వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

బాలిక చదువు కోసం 8వేలు వితరణ

విశాలాంధ్ర- పలమనేరు : పలమనేరు శ్రీ వాణి జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న ఒక అమ్మాయి తండ్రి పలమనేరు మున్సిపాలి నందు దినసరి కార్మికుడు అతని ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరముగా ఉండుట చేత ఆ అమ్మాయి చదువు నందు మంచి మార్కు లు సాధించడంతో యాజమాన్యంకు చెల్లించవలసిన ఈ సంవత్సరం బకాయి మొత్తం 8వేలు వాసవి క్లబ్ వనిత వారు చెల్లించడం జరిగినది. రెండో సంవ త్సరం ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ కు కట్టవలసిన మొత్తం ఫీజు రూ.8 వేలు దాతల సహకారంతో ఆ అమ్మాయికి రెండవ సంవత్సరం ఫీజు కూడాచెల్లించడం జరిగినది.ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఒక బాలిక విద్యాభ్యాసమునకు తమ వంతు సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత అధ్యక్షురాలురాచమదుగు ఉషారాణి సత్య ప్రకాష్,కార్యదర్శి దీపికా బాలాజీ, ట్రెజరర్ కవిత శివకుమార్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మాయి విద్యాభ్యాసమునకు నిధులు సమకూర్చిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

చలో విజయవాడ కార్యక్రమన్ని, విజయవంతం చేయండి

విశాలాంధ్ర -కార్వేటినగరం : జీడి నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలం గొల్లకండిగా, డిఎం పురం, కేఎం పురం గ్రామాలల్లో శుక్రవారం పర్యటిస్తూ ఈ నెల 17న విజయవాడ కార్యక్రమనికి సంబందించిన కర పత్రాలను ప్రభుత్వ పాఠశాలలో పని చేసే వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్. జయకుమారి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికు లందరు విజయవాడకు రావాలని పిలుపు నిచ్చారు. సమస్యలు పరిష్కారం చేయక పోతే రాష్ట్ర ప్రభుత్వనికి కార్మికు లందరిని సమీకరించి ఎఐటియూసి ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, అమ్ములు, గిరిజ, కుప్పయ్య, నిర్మలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE & J.M.F.C AT DEVANAHALLI
R.A.No.13/2021
Between: -
Smt. Lakshmamma & Ors ....Appellants
And: -
Smt. K.S. Jayavani & Ors ....Respondents
Respondent No.12:- Sri. P. Raja Naidu, S/o. Gangalu Naidu, Aged about 75 years.
Respondent No.13:- Smt. P. Jayamma, W/o. P. Raja Naidu, Aged about 65 years.
Respondent No.14:- Sri. Babu Pathipati, S/o. P. Raja Naidu, Aged about 46 years,
12 to 14 are residing at Peraiphgaripalli, E- Kothur Post, Irala, (MD), Chittor District, Andhra Pradesh - 517 030.
Whereas the appellants have filed the present appeal challenging the dated 06/04/2021, passed by the learned Principal Civil Judge, at Devanahalli, on I.A.No.10 filed under Order 21 Rule 97 of CPC by the DHRs therein in E.X.No.2/1993. You are summoned to appear in court, in person or by pleader duly instructed and able to answer all the material questions relating to the appeal on **22 day of May 2023 at 11 A.M** to answer the claim of the appellants. Take summons/notice that in default of your appearance on the day before mentioned, the appeal will be heard and determined in your absence.
Given my sign and seal of the court this 7th day of March month of 2023.
By the order of the court
Chief Ministerial Officer
Senior Civil Judge & J.M.F.C., Court, Devanahalli.
Advocate for Appellants
(A.R.SREENIVASA REDDY)
OFF. No.5, M.R. Complex,
Sulibele Road, Devanahalli Town

దొంగ ఓట్ల వేయడానికి ప్రయత్నిస్తే

కఠిన చర్యలు

బ్యాలెట్ పేపర్‌లో అంకెలు మాత్రమే ప్రాధాన్యతగా పెన్‌తో వ్రాయాలి

ఓటరు స్లిప్‌తో పాటు తప్పనిసరి ఐడి వుండాలి

ఏజెంట్లు పోలింగ్ రోజు ఉదయం 7 గంటల కల్లా పాస్ పొందాలి : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు రాజకీయ పార్టీలకు పోలింగ్ ప్రక్రియ మరోసారి ఇవ్వడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు రాజకీయ పార్టీల తో జిల్లా కలెక్టర్ సమావేశమై పోలింగ్ ప్రక్రియ వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ మెటీరియల్ , బ్యాలెట్ బాక్సులు సిద్ధంచేసి ఈ నెల 12న జిల్లాలో నాలుగు డివిజన్ కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు తిరుపతి -శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల, శ్రీకాళహస్తి - స్కిట్ ఇంజినీరింగ్ కళాశాల సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, గూడూరు - జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశామని, 13 న పోలింగ్ అనంతరం పై కేంద్రాల వద్ద రిసిప్షన్ సెంటర్ ఏర్పాటుచేసి బ్యాలెట్ బాక్సు లను బద్రపరచి, ఆపై చిత్తూరు స్ట్రాంగ్ రూమ్‌కు తరలింపు జరుగురుతుందని, ఈ సమయంలో తప్పనిసరి ఏజెంట్లను సూచించాలని అన్నారు. ఒకే ఇంటి నెంబర్ తో పలు ఓటర్లు వున్నాయని జాబి తాలో రావడం జరిగింది, పూర్తి స్థాయిలో పరిశీలన చేసాం, అందులో వున్న వారు నమోదు చేసుకున్న అడ్రసు సాఫ్ట్ వేర్ వల్ల పొరపాటు జరిగింది, కానీ ఓటర్లు అందరు ఇతర అడ్రసులో వున్నారు, వారికి దరఖాస్తు ప్రకారం అందులో వున్న అడ్రసు మేరకు పరిశీలించి ఓటరు స్లిప్స్ పంపిణీ చేసాము అన్నారు. ఏజెంట్లు పోలింగ్ రోజు ఉదయం 7 గంటల కల్లా పి.ఓ. వద్ద ఆతరైజేషన్ లెటర్ ఇచ్చి పాస్ పొందాల్సి వుంటుందని అన్నారు. ఇక ఓటరు కాని వారు ఎవరైనా ఓటు వేయడానికి వస్తే అతనిపై కేసు నమోదు చేయనున్నాం ప్రశాంత వాత రణంలో జరగడాని అందరు సహకరించాలని అన్నారు. తిరుపతిలో అందిన పిర్యాదుల మేరకు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలగా 13 చోట్ల పటిష్ట బందో బస్తు, పి.ఓ.ల వద్ద ఎ.ఎస్.డి.ఓటర్ల లిస్టు అందుబాటులో వుంచి దొంగ ఓట్ల నియంత్రణ , కేసుల నమోదుకు చర్యలు చేపట్టామని వివరించారు. ఎ.ఎస్.డి. లిస్టులో వున్న వారు ఓటు హక్కు ఉపయోగం లో వేలిముద్ర తో పాటు బ్యాలెట్ కౌంటర్ ఫైల్ లో సంతకం చేయాల్సి ఉంటుందని అన్నారు. ఓటరు ఓటు హక్కు ఉపయోగించు విధానంలో 1 అంకె లేదా రోమన్ అంకెలు తప్పనిసరి మార్క్ చేయాలని , 1 లేకుండా 2,3,4 ఇలా వేస్తె చెల్లదని, ప్రాధాన్యత ప్రకారం 1 నుండి బ్యాలెట్ లో వున్న ఎంత మందికైన మార్క్ చేయవచ్చని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బి.ఎల్.ఓ.లు టెంట్ వేసుకుని మిగిలిన ఓటర్ స్లిప్ లు, ఓటింగ్ విధానం వివరిస్తారని , ఇతర టెంట్ల కు అనుమతి లేదని అన్నారు. ఇచ్చిన పిర్యాదులను సహృదయంతో పరిష్కరించిన జిల్లా కలెక్టర్ వారికి ధన్యవాదాలని సి.పి.ఐ.మురళి,సిపిఎం నాగరాజు తెలిపారు. రౌడీ షీటర్లను బైండోవర్ చేయాలని విన్నవించారు.ఈ సమీక్షలో రాజకీయ పార్టీల ప్రతినిధులు వై.ఎస్.ఆర్.సి.పి. వెంకటేశ్ , సి.పి.ఐ. మురళి , సి పి ఎం నాగరాజు, టిడిపి చంద్ర శేఖర్ , బిజెపి వెంకటేశ్వర్లు ఇతర రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల రక్షణకు

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

- సిపిఐ పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి : మార్చి నెల 13వ తేదీ జరుగు రాయలసీమ తూర్పు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పక్కిరెడ్డి బాబురెడ్డి పట్టభద్రులు ఎమ్మెల్సీగా మేఘన వెంకటేశ్వర రెడ్డి లను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఐ సత్తి వేదు సులూరుపేట నియోజకవర్గ కార్యదర్శి లుఆంబాకం చిన్ని రాజ్ సుధాకర్ రెడ్డి లు ప్రజా సంఘాల నాయకులతో కలిసి వరదయ్యపాలెం పిచ్చాటూరు మండలాల లో పట్టభద్రులు మరియు ఉపాధ్యా యులను కలసి ఓట్ల అభ్యర్థించడం జరిగింది. రానున్న కాలంలో రాష్ట్ర శాసన మండలిలో ఉద్యోగులు ఉపాధ్యాయులు నిరుద్యోగులు కార్మికులు ఎదుర్కొంటున్న టువంటి సమస్యలపై గొంతు ఎత్తడానికి పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న పిఆర్సి సిపిఎస్ స్కీం వర్కర్ల పేరుతో అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజనం పాఠశాల పారిశుద్ధ కార్మికులు ఇంకా అనేక రంగాలలో స్కీముల పేరుతో కాంట్రాక్టు బేసిక్ పేరుతో ఉద్యోగ భద్రత లేకుండా పదవి విరమణ సౌకర్యం లేకుండా పీఎఫ్ ఈఎస్ఐ లాంటి వి లేకుండా దోపిడీకి గురవుతున్నటువంటి వీరికి న్యాయం జరగాలంటే పిడిఎఫ్ అభ్యర్థుల కు ఒకటో నెంబర్ ప్రాథమిక ఓటు వేసి గెలిపించాలని చిన్ని రాజ్ సుధాకర్ రెడ్డిలు కోరారు నిరుద్యోగుల కార్మికుల అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అవి పరిష్కారం కావాలని అయితే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఉపాధ్యాయుల నిరుద్యోగుల పెన్షనర్ల స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని ఆందోళన చేసిన అడిగిన వారిపై పోలీసు నిర్బంధ కాండను ప్రయోగిస్తూ అతి దారుణంగా అని సి వేస్తుందని తప్పుడు కేసులు బనాయిస్తూ హౌస్ అరెస్టు చేస్తూ ప్రజాస్వా మ్యాన్ని వాకస్వాత ంత్ర్యాన్ని కాలరాస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి ఓటుకు డబ్బుకు అమ్ముకోకుండా మేధావులైన పట్టభద్రులు ఉపాధ్యాయులు బాగా ఆలోచించి మన అందరి సమస్యలు పరిష్కారానికి శాసన మండల గొంతేటటువంటి పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని చిన్ని రాజ్ సుధాకర్ రెడ్డి అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి నాగేంద్ర జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఏఐవైఎఫ్ తిరుపతి జిల్లా నాయకులు ఖాతా హరి తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైదాపురంలో మస్తాన్ యాదవ్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - వెంకటగిరి : ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గం లోని సైదాపురం మండలంలో డాక్టర్ బొలిగల్లు మస్తాన్ యాదవ్ టిడిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఓటు హక్కు కలిగిన ఇంటికి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారుతెలుగుదేశం పార్టీ బలపరిచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. కంచర్ల శ్రీకాంత్ గారికి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలి (10/03/23) నేడు సైదాపురం మండలం,కృష్ణారెడ్డి పల్లి గ్రామంలో శ్రీ మహా విష్ణువు,శ్రీ మహాలక్ష్మీదేవి వార్ల దర్శించుకొని, మండలంలో పలు గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో చార్టెడ్ అకౌంట్స్ సౌతన్ జోన్ ఆఫ్ ఇండియా మాజీ చైర్మన్ .చిన్న మస్తాన్ గారు,సైదాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు స్నేహితులు పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - వెంకటగిరి : ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైయస్. జగన్మో హన్ రెడ్డి ఆశీస్సులతో మార్చి 13న జరగనున్న తూర్పు రాయలసీమ ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా గా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి,పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లను తమ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా శుక్రవారం నాడు ఉదయం వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మరియు 23వార్డ్ కౌన్సి లర్,ఆటంబాకం శ్రీనివాసులు రెడ్డి వార్డులోని వైసీపీ శ్రేణులతో కలిసి వెంకటగిరి పట్టణం 23వ వార్డులోని పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఇంటింటికి వెళ్లి కరపత్రా లను ఇచ్చి, మోడల్ బ్యాలెట్ పేపర్లు చూపిస్తూ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచా రంలో ఆటంబాకం శ్రీనివాసులు రెడ్డి పాటు 23వ వార్డు కార్యకర్తలు గృహసారథులు మరియు కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్స్ కానీ ఓటర్లను నియంత్రించాలి

గ్రాడ్యుయేట్స్ కానీ వారికి ఓటర్ స్లిప్పులు ఇస్తున్న బిఎల్ఓ - వాలంటీర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

- సిపిఐ, సిపిఎం నాయకులు డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలో విచ్చలవిడిగా గ్రాడ్యుయేట్స్ కానీ వారు ఓటర్లుగా నమోదు చేశారని వారిని ప్రోత్సహిస్తున్న బూత్ లెవెల్ ఆఫీసర్లు, వాలంటీర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకి తిరపతి మున్సిపల్ కార్పొరే షన్ కమిషనర్ గారికి సిపిఐ ,సిపిఎం నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ, సిపి ఎం నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, టి సుబ్రమణ్యం మాట్లాడుతూ తిరువతి నగరంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నీచమైన పద్ధతిలో వైసిపి పాల్పడు తుందని వాపోయారు. ప్రతిరోజు దొంగ ఓటర్ల నమోదుపై వైసీపీ చేస్తున్న అరాచకంపై పత్రికల్లో వస్తున్న అవి ఏమనే మాత్రం పట్టించుకోకుండా ఈరోజు ఉదయాన్నే బిఎల్వోలు, వాలంటీర్లు దొంగగా నమోదు చేసుకున్న ఓటర్లు వారి తలుపు తడుతూ స్లిప్పులిస్తున్నారని వారిలో కొంతమంది మహిళలు మేము ఓటు వేయడానికి రామని చెప్పున్నా వారిపై వాలంటీర్లు దురుసుగా ప్రవర్తిస్తూ మీకు వచ్చే సంక్షేమ పథకాలన్నీ రద్దు చేపిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. తిరుపతి నగరంలో 13వ తేదీన ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని. పోలింగ్ జరిగే కేంద్రాల వద్ద గ్రాడ్యుయేట్ కానీ అభ్యర్థులు ఓటు వేయడానికి వస్తే క్రిమినల్ కేసులు పెడతామనే విధంగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అధికార పార్టీ రౌడీ మూకలను అరికట్టడం కోసం ఎక్కువ శాతం పోలీస్ యంత్రాంగాన్ని నియమించాలని వారు కోరారు. కమిషనర్ గారు వెంటనే స్పందిస్తూ దొంగగా నమోదు చేసుకున్న ఓటర్లను నియంత్రించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, దుర్వినియోగానికి పాల్పడుతున్న బిఎల్వోలు, వాలంటీర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి, ఎం శివ, కేవైరాజా, జింక నాగరాజు, వెంకటేష్ సిపిఎం నాయకులు వేణు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎఫ్ అభ్యర్థులకే జై భీమ్ ఆర్మీ మద్దతు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఈనెల 13వ తేదీన జరగనున్న తూర్పు రాయలసీమ శాసనమండలి ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థులకే తమ సంపూర్ణ మద్దతని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకుడు పులి శ్రీకాంత్ ప్రకటి ంచారు. ఈ మేరకు ఆయన శ్రీకాళహస్తి సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం ఆయన వామపక్ష పార్టీలు, వాటి అనుబంధ సంఘాల నాయకులను కలసి పీడీఎఫ్ అభ్యర్థులకు తన మద్దతును ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ తన మూడున్నరేళ్ల పాలనలో తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగ ట్టుకున్నారని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయన్నారు. ఉపాధ్యాయులపై కక్ష సాధింపులు ఎక్కువై పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. యేటా జాబ్ క్యాలెండర్ లేకపోవడం వలన ఎంతోమంది యువత వలస కార్మికులకు మారిపోతున్నారన్నారు. నిరుద్యోగ యువతను, ఉపాధ్యాయులను ఇన్ని రకాలుగా మోసం చేసి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు ఓట్ల కోసం రావడం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగ, ఉద్యోగుల సాధక బాధలపై గళమెత్తగలిగేది కేవలం పీడీఎఫ్ అభ్యర్థులేనని స్పష్టం చేశారు. పీడీఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని జై భీమ్ ఆర్మీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఆర్మీ నాయకుడు రమేష్, అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

సురుటపల్లి ఆలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ స్థపతి పలు సూచనలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గంలో నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీపల్లి కొండేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్ప పలు సూచనలు చేశారు.శుక్రవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, కర్నూలు దేవాదాయ శాఖ డిఈ శ్రీనివాసులతో కలిసి సురుటుపల్లి ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో ట్రస్ట్ బోర్డు ప్రతిపాదిస్తున్న పలు అభివృద్ధి పనులపై స్థపతి పరమేశ్వరప్ప పలు కీలక సూచనలు ఇచ్చారు.ఇందులో భాగంగానే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉత్సవ మూర్తుల ఊరేగింపు కోసం ఆలయం చుట్టూ 25 అడుగుల మేర మాడవీధులను విస్తరించాలన్నారు.అలాగే ఉత్సవ మూర్తుల ఊరేగింపుకు సిద్ధమవుతున్న కొత్త రథం షెడ్డు ఆలయ ప్రవేశ ద్వారానికి కుడివైపున నిర్మించాలన్నారు. ఇక్కడే ఉత్సవ మూర్తుల వాహన మండపం ఏర్పాటు చేయాలన్నారు.దీంతోపాటు ఈవో కార్యాలయం పక్కనే వాహనాల షెడ్డు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.పెండింగ్లో వద్ద కోనేటి నిర్మాణానికి సంబంధించి విస్తీర్ణం తగ్గించాలన్నారు. భక్తుల సౌకర్యం అదనపు వసతి గృహాలను నిర్మించడంలో ఇప్పుడున్న గెస్ట్ హౌస్ పక్కనే నిర్మించడంతోపాటు పై అంతస్తులు కూడా నిర్మించుకోవచ్చునన్నారు.అలాగే గత కొన్ని ఏళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయిన ఆలయ ప్రహరీ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.పైగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రధాన ఆలయం మరగదాంబికా అమ్మవారు దక్షిణ ద్వారం ఏర్పాటు చేయాలన్న అంశంపై మరింత లోతుగా పరిశీలన జరిపి దీనిపై తుది నిర్ణయం అవసరం మేరకు తీసుకోవాలన్నారు.25 అడుగుల మేర మాడవీధుల విస్తరణలో భాగంగా ఆలయానికి వెనుక వైపు ఉన్న గృహ యజమానులతో చర్చించి సానుకూలంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా సురుటువల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి స్పష్టం చేశారు.అంతకు మునుపు రాష్ట్ర దేవాదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్ప,డిఈ శ్రీనివాసులుతో కలిసి ఆలయంలో స్వామి సేవలో పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి,ఆలయ ఈవో కోటి రామచంద్రారెడ్డి తో కలిసి తీర్థ ప్రసాదాలను ఆయనకు అందించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ అసిస్టెంట్ స్థపతి దుర్గాప్రసాద్, ఏఈ ఆనంద్,ధర్మకర్తల మండలి సభ్యులు ఆనంద్, సురేష్, చిత్ర రఘు,మంజుల ఉమాపతి,మునివేలు పలువురు అర్చకులు పాల్గొన్నారు.

రాపూర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కురుగొండ్ల

విశాలాంధ్ర - వెంకటగిరి: గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగముగా.రాపూరు మండల కేంద్రం నందు స్థానిక ఓటర్లను కలసి మొదటి ప్రాధాన్యత ఓటు కంచర్ల శ్రీకాంత్ కి వేయాలనిప్రచారం లోపాల్గొన్నవెంకటగిరి నియోజ కవర్గఇం చార్జీవర్యులుమాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లోహిత్ ఈ కార్యక్రమంలో రాపూరు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు రెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ శివరామకృష్ణ, రాష్ట్ర సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పచ్చిగర్ల రత్నం, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్, మండల మహిళ అధ్యక్షురాలు రమణమ్మ, యూనిట్ ఇంచార్జీలు, అన్నీ గ్రామాల ముఖ్య నాయకులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులే గెలుపే మా లక్ష్యం

విశాలాంధ్ర - వెంకటగిరి: తిరుపతి జిల్లా అధ్యక్షుడు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎలక్షన్ కోసం నడుం బిగించిన వైస్సార్సీపీ నాయుకులు మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి మండల ఎంపీపీ గోను రాజశేఖర్ మాధవయపాలెం సొసైటీ అధ్యక్షుడు వేణు నాయుడు దేవులపల్లి సర్పంచ్ శ్రీనివాస్ కొండమీద కోయిలమ్మ దేవులపల్లి మాజీ సర్పంచ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి వెంకటగిరి నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ వెంకటేష్ రెడ్డి నంద్యాల ఓటరు గడప గడప కు వెళ్లి జరగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి బలపరచిన అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి కి ఓటు వేయాలని వాలెట్ నమూనా చూపించి ఎలా ఓటు వెయ్యాలో క్షుణ్ణంగా వివరించి మీ అమూల్యమైన ఓటు వెయ్యమని చెప్పడం జరిగింది.మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి కి కూడా మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గడప గడపకు తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సి అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డి గెలుపుకై 30వ వార్డులో ఇంటింట ప్రచారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఈనెల 13వ తేదీన నిర్వహించే తూర్పు రాయలసీమ (ప్రకాశం, నెల్లూరు చిత్తూరు) జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలోని వైసిపినాయకులు 30వ వార్డులో ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి పెర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి విజయం కొరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా 30వ వార్డ్ నందు వైఎస్ఆర్‌సిపి నాయకులు పర్యటిస్తూ 13వ తేదీన నిర్వహించే తూర్పు రాయలసీమ (ప్రకాశం, నెల్లూరు చిత్తూరు) జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఎదురుగా 1 అనే అంకెను వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బుజ్జి రెడ్డి, ముత్తు రెడ్డి, మధు రెడ్డి, దాము రెడ్డి, శ్రీరాములు ,సాయి రెడ్డి, హేమంత్ రెడ్డి, కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంతపాలన: టీడీపీ పట్టణాధ్యక్షులు పులిమి

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని, అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ గూడూరు పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని గమళ్లపాలెం టీడీపీ కార్యాలయంలో శుక్రవారం మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తూర్పు రాయలసీమ అభ్యర్థిగా కంచర్ల శ్రీకాంత్ ని నిలబెట్టారన్నారు.చదువుకున్న వారు అలోచించి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను చూసి చదువుకున్న అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతోందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలను అందరూ చూస్తున్నారని, ఈ ఎన్నికలలో శ్రీకాంత్ ని గెలిపిస్తే రాబోయే రోజులలో నియంత పాలనకు స్వస్తి చెప్పవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య, నాయకులు ఇస్రాయెల్ కుమార్, వాటం బేటి శివకుమార్, ఎండీ. అబ్దుల్ రహీమ్, చంద్ర మౌళి, జనార్ధన్, రమేష్ రెడ్డి, శ్రీవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు జూమ్ మీటింగ్ లో గూడూరు యువత

విశాలాంధ్ర - గూడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం విజయవాడ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువతతో జూమ్ మీటింగ్ లో మాట్లాడారు. గూడూరు పట్టణంలో మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగు యువత నాయకులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు ఈ జూమ్ సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం నుండి చంద్రబాబు నాయుడుతో జూమ్ సమావేశంలో యువతకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ యువత అధ్యక్షుడు వేముల సునీల్ గూడూరు ప్రాంత సమస్యలు, పార్టీ స్థితిగతులను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను చక్కగా వివరించిన సునీల్ ను చంద్రబాబు మెచ్చుకొన్నారు. టీడీపీ యువతకు పెద్దపీట వేస్తుందని, ఎమ్మెల్సీ ఎన్నికలలో మన అభ్యర్థుల గెలుపుకు సైనికుల్లా పనిచేయాలని సూచించారు.

దక్కిలి మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - వెంకటగిరి: గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగముగా.డక్కిలి మండలం దగ్గవోలు పంచాయతీ నందు స్థానిక ఎమ్మెల్సీ ఓటర్లను కలసి మొదటి ప్రాధాన్యత ఓటు కంచర్ల శ్రీకాంత్ గారికి వేయాలని ప్రచారంలో పాల్గొన్నలిరాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లోహిత్‌ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పొలంరెడ్డి కోటేశ్వరరెడ్డి , క్లస్టర్ ఇంచార్జ్ ఏలేశ్వరం రామచంద్రయ్యనాయుడు , యూనిట్ ఇంచార్జ్ దుగ్గి వెంకటేశ్వర్లు , ఐటీడీపి రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ , మండల ప్రధానకార్యదర్శి కుమార్ , ఐటీడీపి మండల కో -ఆర్డినేటర్ అద్దంకి వంశీ గారు,గ్రామపార్టీ నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాలుగొనడం జరిగింది.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

అవినీతి కార్యదర్శిపై విచారణ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని గాజులు పెళ్లూరు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎన్వి సుబ్బారావు అవినీతి ఆరోపణలపైన గూడూరు డివిజన్ పంచాయతీ అధికారి పి.వెంకటరమణ తన సిబ్బందితో శుక్రవారం సచివాలయంలో విచారణ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శి ఎన్వి సుబ్బారావు పంచాయతీ పరిధిలోని కొన్ని అవినీతిఆరోపణలపై మాజీ సర్పంచ్ ఎంపల్లి రమణయ్య యాదవ్, గ్రామస్తుల తిరుపతి జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గాజులపల్లి పంచాయతీ పరిధిలో జరిగిన ఆరోపణలపై విచారణ చేపడుతున్నామన్నారు పంచాయతీ కార్యదర్శి సిమెంట్ రోడ్డు పనులు నిమిత్తం ఒకే పనికి రెండు సార్లు బిల్లు నగదు డ్రా చేసినట్లు,మండలంలోని 28 పంచాయతీలలో బ్లీచింగ్ పౌడర్ విక్రయాలపై నకిలీ బిల్లులతో అవినీతి, పంచాయితీ పరిధిలో సేవలు అందిస్తున్న హరిత రాయబారుల కష్టార్జితం స్వాహా చేసినట్లు, ప్రస్తుత గాజుల పెళ్లూరు పంచాయతీ ఏకగ్రీవ సర్పంచి ఎన్నికపై రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఏకగ్రీవ ప్రోత్సాహక నిధులు స్వాహా చేసినట్లు, ఆరోపణ ఫిర్యా దులపై గ్రామంలో పూర్తిగా విచారణ చేపడుతున్నామన్నారు పూర్వపురాలు కలెక్టర్ కు నివేదికలు అందించిన అనంతరంజిల్లా అధికారులు పరిశీలన అనంతరం పంచాయతీ కార్యదర్శి పై తీసుకోవలసిన చర్యలు జిల్లా అధికారులు చేపడతారు. అధికారులు జ్ఞానేశ్వర్, వంశీ లు చేశారు.

శాసనమండలి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఈ నెల 13న జరుగనున్న శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచే కంచర్ల శ్రీకాంత్, ఎల్ సీ రమణారెడ్డికి మొదటి ప్రాధా న్యత ఓటు వేసి గెలపించాలని ఆ పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు విజ్ఞప్తి చేశా రు. ఈ మేరకు ఆయన శుక్రవారం తొట్టంబేడు మండలం కొణతనేరి, గుర్రప్పనాయుడుకండ్రిగ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తారని చెప్పారు. ఈ ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సింగమాల భాస్కరయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు లెక్కల మురళీనాయుడు, పవన్, కుప్పయ్య, గురవయ్య, ప్రమీల, రమణమ్మ, వెంకటేష్, శంకరయ్య, పెంచలయ్య, శశి, రవి, వెంకట ముని నాయుడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్ఆర్సిపి

విశాలాంధ్ర- సత్యవేడు: ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సత్యవేడు మండల వైఎస్ఆర్సిపి నాయకులు దూసుకుపోతున్నారు. పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలకు మరో రెండు రోజులు గడువు ఉండడంతో ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరుకుంది.ఇందులో భాగంగానే స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచనలు మేరకు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఈ నేపథ్యంలో శుక్రవారం సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సివిల్ విండో అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నాయకులు,మాస్టర్ స్కూలు అధినేత చంద్రశేఖర్ రెడ్డి,రమేష్ సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్ తదితరులు బృందం పట్టణంలోని నేతాజీ రోడ్డు,గాంధీ రోడ్డు,పల్లవు వీధి, కుమ్మరిగుంట,దళితవాడ, గాండ్ల వీధి తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పట్టభద్రుల ఓటర్లను కలుసుకొని ఓటును అభ్యర్థించారు.తూర్పు రాయలసీమ పట్టభద్రుల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ప్రతి పట్టభద్రుల ఓటర్లను నాయ కులు కలుసుకొని కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు మొదటి ప్రాధాన్యత ఓటును అభ్యర్థిం చారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాం తంలో దాదావు 150 పట్టభద్రుల ఓటర్లు ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు.వైయస్ఆర్సీపీ బలవరుస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి ని గెలిపించాలని వట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించామన్నారు.శ్యాంప్రసాద్ రెడ్డి గెలుపును ఎవరు అడ్డుకోలేరన్నారు.ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకు గీటురాయిగా నిలుస్తుంది అన్నారు.అంతకుమునుపు వైయస్ఆర్ సీపీ నాయకులు గంగ మెట్ట వద్ద గంగమ్మకు కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి, మాస్టర్ స్కూలు కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ,వైయస్ఆర్ సీపీ నాయకులు పునీత్ కుమార్,రాబిన్,జోసఫ్,సెంథిల్ కుమార్, సురేష్ కుమార్,శాంతి,మనీ, పలని, మునివేలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో పడిన ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యత పట్టభద్రుడిదే

-మాజీ కౌన్సిలర్ డాక్టర్ నివేదిత మోరె

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా కీర్తింపబడే భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రమాదంలో పడిన ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యత పట్టభద్రుడిదే అని శ్రీకాళహస్తి పురపాలక సంఘం 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ డాక్టర్ నివేదిత మోరె పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ విద్యాసంస్థలలో పనిచేస్తున్న పట్టభద్రులను, ఉపాధ్యాయులను కలిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించమని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎంతో హుందాగా జరుపుకునే శాసనమండలి ఎన్నికలలో కూడా దిగజారుడు రాజకీయాలకు తెగించిన అధికార వైసిపి ప్రభుత్వానికి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ ఓటు ద్వారా గట్టి బుద్ధి చెప్పాలని డా.నివేదిత మోరె పలువురు పట్టభద్రులను కలిసి విన్నవించారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న కంచర్ల శ్రీకాంత్ కు తొలి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరుతూ క్లస్టర్ ఇన్‌ఛార్జి, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ మిన్నల్ రవి పట్టభద్రులకు నమూనా బ్యాలెట్లను అందించి విజ్ఞప్తి చేశారు. జగన్మోహన్ రెడ్డి అరాచక పాల నను అంతమొందించాలన్నా, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకా శాలు మెరుగుపడాలన్నా, కొత్త పరిశ్రమల స్థాపనకు ఉద్యమించాలన్నా రాబోయే శాసనమండలి ఎన్నికలలో కంచర్ల శ్రీకాంత్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ పట్టభద్రుడిపై ఉన్నదని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జి రామకృష్ణ యాదవ్, షేక్ ఖాదర్ భాషా, బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా కుంట్రపాకు సురేంద్రబాబు ముదిరాజ్

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రముఖ న్యాయవాది కుంట్ర పాకు సురేంద్రబాబు ముదిరాజ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ప్రకటించారు. తిరుపతిలో శుక్రవారం పలువురు బిసి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశానంతరం అధికార ప్రతినిధిగా కుంట్రపాకు సురేంద్రబాబు ముదిరాజును నియమించినట్లు ప్రకటించి నియామక పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాజకీయ పార్టీగా ఆవిర్భవించి 175 స్థానాల్లోనూ బీసీ ప్రతినిధులు పోటీ చేస్తారని తెలిపారు. బీసీ సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహించి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని కోరారు. చట్టసభలలో బీసీలకు ప్రాతిని త్యం వచ్చేలా రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు సముచిత స్థానం ఇవ్వాలని కోరారు. బీసీల అభివృద్ధి సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామన్నారు. యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్, జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే 126 వర్ధంతి

విశాలాంధ్ర - నాయుడుపేట : సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 126 వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో ఉన్న జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు నాయుడుపేట బీసీ సంక్షేమ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సావిత్రిబాయి పూలే యొక్క ఘనతను వారు గుర్తు చేసుకున్నారు. నేటి తరానికి ఆమె ఆదర్శమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్, ఉపాధ్యక్షులు రామయ్య, నాయుడుపేట మండల అధ్యక్షులు వినుకొండ శివ,నూరుబాషా నాయుడుపేట మండల అధ్యక్షులు సులేమాన్, నాయుడుపేట మండల ఉపాధ్యక్షులు రాము, ఎస్.కె షరీఫ్, నాయుడుపేట కమిటీ సభ్యులు నరేష్,శేఖర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.